


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 13-08-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 42 సంచిక : 290 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# ప్రతిక్షణం.. ప్రజలకోసం..



## ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయను

## హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా

## 'జయహో' పుస్తకావిష్కరణ

## ఏపీ సీఎం జగన్

అమరావతి: తనపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయబోనని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ప్రతిక్షణం ప్రజల కోసమే ఆలోచిస్తూ వారి సంక్షేమం దిశగా పాలన సాగిస్తున్నామనీ.. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి రాసిన జయహో పుస్తకాన్ని ది ప్రింట్ ఎడిటర్ శేఖర్ గుప్తాతో కలిసి సీఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలను జగన్ గుర్తు చేసుకున్నారు తరువాయి 2లో..

# అత్తివరదరాజస్వామి సన్నిధిలో తెలంగాణ సీఎం కేసీఆర్

## నగరిలో ఎమ్మెల్యే ఆర్కే రోజా స్వాగతం



కాంచీపురం: తమిళనాడులోని కాంచీపురంలో అత్తివరదరాజస్వామి వారిని తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుంచి విమానంలో బయల్దేరిన కేసీఆర్ తొలుత రేణిగుంట చేరుకొని అక్కడినుంచి రోడ్డు మార్గంలో కంచి చేరుకున్నారు. నగరిలో ఆయనకు ఎమ్మెల్యే, ఏపీఐఐసీ ఛైర్‌పర్సన్ ఆర్కే రోజా స్వాగతం పలికారు. అనంతరం కాంచీపురం చేరుకోగానే అక్కడ ఆలయ అధికారులు, వేదపండితులు సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం అత్తి వరద రాజస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ వెంట ఆయన సతీమణి శోభ, కుమార్తె, మాజీ ఎంపీ కవితతో పాటు ఆర్కే రోజా, తదితరులు ఉన్నారు. కాంచీపురం నుంచి కేసీఆర్ తిరుమలకు ప్రయాణమయ్యారు. అక్కడ శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని తరువాయి 2లో..



# తెలుగు రాష్ట్రాల్లో జలకళ

- ఆనందోత్సాహాల్లో అన్నదాతలు
- ప్రకృతి సహకరించడం శుభసూచకం



అమరావతి : తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకోవటంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ట్విటర్‌లో ఓ సందేశాన్ని పోస్ట్ చేశారు.

అన్నదాత ముఖాల్లో ఆనందాలు నింపేలా ప్రకృతి సహకరించడం శుభసూచకమని అన్నారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యాన్ని చేరుకుంటున్నాయని తెలిపారు.

దిగువ ప్రాంతాల ఆయకట్టును తడిపేందుకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోందని సీఎం వైఎస్ జగన్ పేర్కొన్నారు.



# కశ్మీర్‌లో పెట్టుబడులకు సిద్ధం

## రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ

ముంబై: జమ్మూకశ్మీర్, లదాఖ్ ప్రాంతాలలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రిలయన్స్ సంస్థల అధినేత, సీఎండీ ముకేశ్ అంబానీ ప్రకటించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. అక్కడి ప్రజలకు కావాల్సిన వాటిపై, చేయవల్సిన అభివృద్ధిపై ఇప్పటికే స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆ టాస్క్‌ఫోర్స్ పలు విషయాలపై అధ్యయనం చేస్తుందన్నారు. అక్కడి ప్రజలకు అవసరమైన, తరువాయి 2లో..

# త్యాగానికి ప్రతీక బక్రీద్



పశ్చిమగోదావరి : ముస్లింల ప్రముఖ పండుగల్లో బక్రీద్ ఒకటి. ధనిక, పేద తారతమ్యం లేకుండా ప్రతి ముస్లిం బక్రీద్‌ను జరుపుకుంటారు. పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన దైవ ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం అల్లాహ్ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగాన్ని బక్రీద్ సందర్భంగా ముస్లింలు స్మరించుకుంటారు. ఇస్లాం మతంలో రంజాన్ తర్వాత అంత ప్రాముఖ్యత ఉన్న పండుగ ఈదుల్ జుహా (బక్రీద్). దీనినే త్యాగాల పండుగ అని కూడా పిలుస్తారు. ఈదుల్ ఫితర్ జరిగిన రెండు నెలలకు ఇస్లాం కేలండర్ ప్రకారం 12వ నెల (జుల్ హజ్జా) 10వ రోజున బక్రీద్‌ను జరుపుకుంటారు. దేశవ్యాప్తంగా ముస్లింలు బక్రీద్‌ను జరుపుకున్నారు. తరువాయి 2లో..




# విశాఖ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం

## 70 శాతం తగలబడిన టగ్



వార్త 2వ పేజీలో..

## కర్ణాటకలో ఉద్యోగాలు కన్నడిగులకే

## నటుడు ఉపేంద్ర



బెంగళూరు: కర్ణాటకలోని ఉద్యోగాలన్నీ స్థానికులకే ఇవ్వాలని ప్రముఖ నటుడు ఉపేంద్ర డిమాండ్ చేశారు. ఇందుకోసం పోరాటం సాగిస్తానని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. కర్ణాటకలో ఉద్యోగాలు కన్నడిగులకే ఇవ్వాలి. దీని గురించి ఎన్నో సంవత్సరాలుగా పోరాటం జరుగుతోంది. రాష్ట్రంలోని ఉద్యోగాల్లో తరువాయి 2లో..



# జలకళతో పోటెత్తిన పర్యాటకులు





అనంతగిరి : అనంతగిరి మండలం లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొర్రాకు పర్యాటకులు పోటెత్తారు. వర్షాలు తగ్గుముఖం పట్టడం, వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో పర్యాటకులు, కుటుంబ సభ్యులతో బొర్రా గుహలు, కటికి, జలపాతాలు దముకు, గాలికొండ, వ్యూ పాయింట్‌లను సందర్శించి సందడి చేశారు, ఈ నెల రోజుల నుండి పర్యాటకులు లేక వెలవెలబోయింది. ఇప్పుడు పర్యాటకులు పోటెత్తెడం వలన పర్యాటక ప్రాంతాలకు కొత్త శోభ కనిపించింది, వ్యాపా రస్తులు కేంద్రాల్లో సంతోషంగా కనిపిస్తున్నారు. పర్యాటకులు ఎక్కువగా రావడంతో ట్రాఫిక్‌కు కొంతమేర అంతరాయం ఏర్పడింది,

# విశాఖ హార్బర్‌లో భారీ అగ్నిప్రమాదం





విశాఖ: విశాఖ ఔటర్ హార్బర్‌లోని టగ్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో దాదాపు 70శాతం వరకు ఆ టగ్ తగలబడింది. నౌకలో సివిల్ పనుల కోసం సిబ్బందిని తరలిస్తుండగా టగ్‌లో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో తీవ్ర భయాందోళనకు గురై సిబ్బంది సముద్రంలోకి దూకేశారు. వారి ఆర్తనాదాలు గమనించిన కోస్ట్‌గార్డు సిబ్బంది అప్రమత్తమై వారిని ఒడ్డుకు చేర్చారు. ప్రమాదం సమయంలో టగ్‌లో 29 మంది సిబ్బంది ఉండగా.. 28 మందిని రక్షించారు. గల్లంతైన వ్యక్తి కోసం గాలిస్తున్నారు. ఈ ప్రమాదంలో 15 మంది గాయపడగా.. వారిని చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన టగ్‌ను జాగ్వార్‌గా గుర్తించారు. చమురు నౌకల్ని బెర్త్ వద్దకు తీసుకురావడం, నౌకలో సిబ్బంది సేవల కోసం ప్రభుత్వ రంగ సంస్థ హెచ్‌పీసీఎల్ ఈ టగ్‌ను అద్దెకు తీసుకున్నట్టు సమాచారం.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

**ఏడుగురి పరిస్థితి విషమం..**

ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు ఏసీపీ కులశేఖర్ వెల్లడించారు. మిగతా ఎనిమిది మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్టు తెలిపారు. హెచ్‌పీసీఎల్‌కు చమురు పైపు అనుసంధానం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు ఏసీపీ తెలిపారు. సహాయక చర్యల్లో రాణి రోష్మణి, చార్లి సీ432 నౌకలు పాల్గొన్నాయని కోస్టు గార్డు అధికారులు తెలిపారు.

## చోడవరం సిఐగా కె.ఈశ్వరరావు

చోడవరం : చోడవరం సర్కిల్ ఇనస్పెక్టరుగా కె.ఈశ్వరరావు నియమితులయ్యారు. ఇక్కడి పనిచేసిన సి.ఐ ఇటీవల సస్పెండ్ కావడంతో, గతంలో ఇక్కడ పనిచేసిన, ప్రస్తుతం సబ్బవరంలో సి.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీనివాసరావు అప్పటి నుంచి ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారు. అయితే సోమవారం జిల్లా వ్యాపంగా జరిగిన బదిలీలలో చోడవరం సర్కిల్‌కు వి.ఆర్‌లో ఉన్న కె.ఈశ్వరరావుకు డి.జి.పి.కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

## జక్కంపూడిని మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ శ్రేణులు



పరవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నుపరవాడ మండలం వైసీపీ నాయకులు బొద్దపు చిన్నారావు, బొండా కనకారావ (మాజీసర్పంచ్) కలపాక, కోన రామారావు, కోన రామ్ నాయుడు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 12 మద్యం బాటిల్స్ పట్టివేత

పార్వతీపురం: విజయనగరం జిల్లా పార్వతీపురం మండలంలో పెదబొండపల్లి లో పోల శ్రీను అనే వ్యక్తి వద్ద నుంచి పార్వతీపురం రూరల్ ఎస్ఐ వీరబాబు 12 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని,సదరు వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ ఇలాంటి బెల్టు షాపులు నిర్వహణకు విక్రయాలుకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



## యానాం వద్ద తగ్గుతున్న వరద

**ఊపిరి పీల్చుకుంటున్న వరద పరివాహక ప్రాంతాల ప్రజలు**

యానాం : వృద్ధ గౌతమి గోదావరి నదిలోని వరద ఉదృత తగ్గుముఖం పట్టడంతో వరద పరివాహక ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద కు రికార్డు స్థాయిలో వరద నీరు చేరుకోవడంతో గౌతమి గోదావరి నది వరద నీటితో ఉధృతంగా యానాం వద్ద ప్రవహిస్తుంది దీంతో యానం ప్రాంతానికి చెందిన పలు గ్రామాలు ముంపు కి గురవడంతో

గత పది రోజులుగా వరదనీటిలో ని ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు తగ్గుముఖం పట్టడంతో తమ తమ ఇళ్లకు చేరుకుని పరిసరాలను పరిశుభ్రం చేసుకుంటున్నారు.

ప్రభుత్వ పరిహారం అందించాలని కోరుతున్నారు.

## ఈనెల 19న పుదుచ్చేరి సమావేశం

యానాం : పుదుచ్చేరి బడ్జెట్‌ను ఈనెల 19న ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో అసెంబ్లీ సమావేశమవుతుంది. మార్చి నెలలోనే బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి వున్నప్పటికి గత 8 సంవత్సరాలుగా మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు. అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికలు రావడంతో బడ్జెట్ ఆలస్యమయ్యింది. అయితే జూలై 13న ప్రణాళికా సంఘం బడ్జెట్‌కు తుదిరూపు నివ్వడంతో పాటు కేంద్రం సైతం ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో రూ.8,425 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి హోదాలో సిఎం నారాయణస్వామి ప్రవేశపెట్టనున్నారు. ఇదిలా వుండగా ప్రశ్నావళితో కూడిన నోట్‌ను సెక్రటరియేట్ ద్వారా ఎమ్మెల్యేలకు పంపడం ఆసక్తిగా మారింది.

# ముస్లీం మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పరవాడ: పరవాడ మండలములో సోమవారము బక్రీద్ సందర్భంగా మసీద్ లో ప్రార్థనలు ఘనంగా జరిగాయి. అందులో భాగంగా వాడచీపురపల్లి మసీదులో బక్రీద్

**పెందుర్తి డైనమిక్ శాసనసభ్యుడు అధీప్‌రాజ్**

ప్రార్థనలలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే అధీప్‌రాజ్ పాల్గొని ముస్లిం సోదరు లుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరము అయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. వైసీపీ రాష్ట్ర సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ముస్లిం మైనారిటీ లకు 4% రిజర్వేషన్ కల్పిం చిన మహనీయుడు అని ఈ సందర్భంగా తెలియజేశారు.

తండ్రిబాటలోనే తన యుడు నడుస్తు న్నాడు అనీఅన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట అభివృద్ధి సాధ్యపడు తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లాప్రదానకార్యదర్శి చుక్క రాము నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సిరపువరపు అప్పలనాయుడు వైసీపీ కన్వీనర్ బురద రాజు, కూండ్రపు తాతాజీ,బూసరాజు, నరసింగరావు, షేక్ ఖాదర్ వల్ల, వల్లీబాబు, ఇతర ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## ప్రతిక్షణం.. ప్రజలకోసం..

ఒకే అసెంబ్లీ సెషన్‌లో 19 బిల్లులు ప్రవేశపెట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. 3600 కి.మీల పాదయాత్రను తలచుకుంటే గొప్ప ఉత్తేజం కలుగుతోందని చెప్పారు. పాదయాత్రలో రోడ్డు పక్కన చిన్న టెంటులో పడుకునేవాణ్ని అని.. రోజంతా ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ఉండేవాడినంటూ సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజల నమ్మకం నిలబెట్టేలా సుపరిపాలన అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, పుస్తక రచయిత కె.రామచంద్రమూర్తి, ఎమెస్కో పుస్తక ప్రచురణ సంస్థ అధినేత విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు..

పాదయాత్ర ద్వారా వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారని ప్రముఖ జర్నలిస్ట్ శేఖర్ గుప్తా అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆశయాలను, వారసత్వాన్ని జగన్ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. వైఎస్సార్‌తో తనక ప్రత్యేకమైన అనుబంధం ఉన్నట్లు ఆయన గుర్తుచేశారు. దేశంలో జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీలే బలంగా ఉన్నాయన్నారు. వైఎస్ జగన్ నాయకత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరముందన్నారు. కార్యక్రమంలో రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. తన నాలుగున్నర దశాబ్దాల పాత్రికేయ అనుభవంలో పాదయాత్రపై పుస్తకాన్ని రూపొందిచడం గొప్ప విషయమన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

బక్రీద్ నిర్వచనం

సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి జనావళిని జాగృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అ ల్లాహ్ భూమండలానికి 80 వేల మంది ప్రవక్తల్ని పంపినట్టు ముస్లింల ఆరాధ్య గ్రంథం దివ్యఖురాన్ చెబు తోంది. వారిలో ఒకరు ప్రవక్త హజరత్ ఇబ్రహీం. ప్రవక్తల్లోని విశ్వాసాన్ని కూడ గ్రహించేందుకు అల్లాహ్ పలు పరీక్షలు పెట్టేవారు. ఈ క్రమంలో హజ్రత్ ఇబ్రహీం అనే ప్రవక్త నిద్రిస్తున్న సమయంలో ఆయన కలలో అల్లాహ్ కనిపించి నీ కుమారుడిని తనకు బలి ఇవ్వమని ఆదేశిస్తాడు. ఇబ్రహీం తనకు వచ్చిన కల గురించి ఒక్కగానొక్క కుమారుడైన ఇస్మాయిల్‌కు తెలియజేస్తా డు. దైవ భక్తుడైన ఇస్మాయిల్ అందుకు అంగీకరించి బలికి సిద్ధవమవుతాడు. కుమారుడిని బలి ఇస్తున్న సమయంలో అల్లాహ్ అతని త్యాగనిరతిని మెచ్చుకుని, బలి ఇవ్వడానికి ఆకాశవాణి ద్వారా ఒక గొర్రెను సృష్టించి ఇస్తాడు. గొర్రెను (బక్రా ) అంటారు. ఆనాటి నుంచి ఈ పండుగకు బక్రీద్ అని పిలుస్తారు.

ఖుర్బానీ..

బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఖుర్బానీ ఇవ్వడం అత్యంత పవిత్రమైందిగా భావిస్తారు. ఒక గొర్రె పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని పేదలకు పంచి పెడతారు. మిగిలిన భాగాల్లో రెండో దానిని బంధువులకు, మూడో భాగాన్ని తమ కోసం ఉంచుకుంటారు. దీనినే ఖుర్బానీ అంటారు.

హజ్ యాత్ర..

ముస్లింలు ఈ మాసంలోనే హజ్ యాత్ర చేపడతారు. పవిత్ర స్థలం మక్కాను సందర్శించడానికి ఇష్టపడతారు. సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి మస్జిద్‌అల్‌హరామ్‌లోని కాబా చుట్టూ ఏడుసార్లు ప్రదక్షిణాలు చేస్తారు. బక్రీద్ పండుగ రోజు ముస్లింలు అందరూ ఈద్‌గాహ్‌కు చేరుకుని సామూహిక ప్రార్థనలు చేస్తారు. ప్రార్థనల అనంతరం ఈద్ ముబారక్ అంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

## అత్తివరదరాజస్వామి సన్నిధిలో తెలంగాణ సీఎం కేసీఆర్

తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

నగరిలో కేసీఆర్‌కు రోజా ఘనస్వాగతం

అంతకుముందు కంచి పర్యటన కోసం సోమవారం ఉదయం ప్రత్యేక విమానంలో రేణిగుంటకు చేరుకున్నారు. అనంతరం అక్కడి నుంచి కంచికి రోడ్డు మార్గంలో బయలుదేరారు. మార్గమధ్యలో కేసీఆర్ నగరి చేరుకోగానే రోజా ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజాతో కేసీఆర్ కాసేపు ముచ్చటించారు.

## కశ్మీర్‌లో పెట్టుబడులకు సిద్ధం

కశ్మీర్ అభివృద్ధికి కావాల్సిన పరిశ్రమలను రిలయన్స్ స్థాపిస్తుందన్నారు. జమ్మూకశ్మీర్ అభివృద్ధిలో భాగం కావాలంటూ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునివ్వడంతో తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. రానున్న రోజుల్లో జమ్మూ, కశ్మీర్, లదాఖ్‌లలో రిలయన్స్ పెట్టుబడులకు సంబంధించిన మరిన్ని వార్తలను చూస్తారని ఈ సందర్భంగా అంబానీ వెల్లడించారు.

కొత్తభారతావనిని ప్రపంచానికి చూపిద్దాం

ప్రధాని మోదీ

ఆర్టికల్ 370 రద్దు, జమ్మూకశ్మీర్ విభజన అనంతరం తొలిసారి జాతినుద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. మనమంతా కలిసి కొత్త జమ్మూకశ్మీర్, కొత్త లదాఖ్, కొత్త భారత దేశాన్ని నిర్మించి ప్రపంచానికి చూపిద్దాం. జమ్మూకశ్మీర్‌లో ఇక నుంచి భారీ స్థాయిలో ప్రభుత్వ, ప్రయివేట్ రంగ సంస్థలు వస్తాయి, అక్కడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అంతేకాకుండా సుందరమైన కశ్మీరంలో సినిమాలు తీయొచ్చు.. బాలీవుడ్, తెలుగు, తమిళ చిత్రపరిశ్రమలను ఇక్కడ వారి సినిమాలు చిత్రీకరించాలని కోరుతున్నా అంటూ మోదీ విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే.

## కర్ణాటకలో ఉద్యోగాలు కన్నడిగులకే

వారికే మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అందరి ఆకాంక్ష కూడా. ఇందుకోసం నేను పోరాటం చేస్తాను. ఈ మేరకు ఈ నెల 14, 15 తేదీల్లో గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తాను. ఇందుకు నాకు యువత మద్దతుగా నిలవాలని కోరుకుంటున్నాను. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాను అని ఉపేంద్ర వీడియోలో చెప్పుకొచ్చారు.

స్వతహాగా బెంగళూరు ఐటీ రాజధాని కావడంతో దేశ నలుమూలల నుంచి ఉపాధి కోసం అక్కడికే వస్తుంటారు. దీంతో స్థానికులకు అన్యాయం జరుగుతుందనే వాదన ఎప్పటి నుంచో ఉంది.

రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై ఇటీవలి కాలంలో ఉపేంద్ర గట్టిగానే పోరాటం చేస్తున్నారు. అప్పుడప్పుడు ప్రభుత్వాలపై విమర్శలు చేస్తూ ట్వీట్లు కూడా పెడుతున్నారు. కొద్దిరోజుల క్రితం కర్ణాటకలో నెలకొన్న రాజకీయ సంక్షోభంపైనా ఆయన మాట్లాడారు. దీంతో పాటు ఈనెల 9న అవినీతిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తూ ఓ లేఖను విడుదల చేశారు. అధునాతన టెక్నాలజీని ఉపయోగించి అవినీతిని అంతం చేయవచ్చని తెలిపారు.

## హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి



నరసన్నపేట : రాష్ట్రంలో హిందూ సమాజానికి తీవ్ర ద్రోహం జరుగుతోందని, ఈ పరిస్థితులు మారకుంటే వీహెచ్‌పీ ఉద్యమానికి సిద్ధమవుతుందని విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ధార్మిక సంస్థల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆవిర్భవించిన నూతన ప్రభుత్వం హిందూ సమాజానికి తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు.

ధార్మిక సంస్థల ప్రతినిధులు గ్రామ స్థాయిలో హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. ముఖ్యంగా యువత జాగ ృతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. హిందూ దేవాలయాల నుంచి 7.5 శాతం ఆదాయం ప్రభుత్వం పొంది ఇతర మత పెద్దలైన వారికి వేతనాలు ఇస్తామనడం హిందూ ధర్మాలకు విఘాతం కల్గించడమేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో గోహత్యలు పెరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు ఉత్తరాంధ్ర విభాగ్ కార్యదర్శి ఎస్.ఫల్గుణరావు, జిల్లా అధ్యక్షులు గుంపా శివప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మోహనరావు, ప్రాంతీయ ధర్మ ప్రసార సహ ప్రముఖ్ పొగిరి సూర్యనారాయణ, ఆర్ఎస్ఎస్ ఖండ ప్రముఖ్ కేవీ రామచంద్రరావు, పి.సిద్ధయ్య, ధర్మాచార్య ప్రముఖ్ బగాది రామారావు, కేఎల్ఎన్ మూర్తి, శిమ్మ లక్ష్మణరావు, జి.శ్రీధర్, గుడ్ల ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గ్రంథపాలక దినోత్సవం



విశాఖపట్నం: జాతీయ గ్రంథపాలక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం డాక్టర్ ఎస్.ఆర్.రంగనాథన్ 127వ జయంతి సందర్భంగా సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ మరియు అడివివరం శాఖా గ్రంధాలయం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా పి.ఎస్.ఎన్. మూర్తి వ్యవహరించారు.

ముఖ్య అతిధిగా జిల్లా గ్రంధాలయం సంస్థ కార్యదర్శి ఎన్.రాధిక హాజరయ్యారు. గ్రంధాలయాల అభివృద్ధి గురించి సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి వివరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపల్ జి.వి.ఎస్.ఎన్. ఆచార్యులు, ప్రధానోపాధ్యాయులు కె.ఎస్.ఆర్. మూర్తి, వి.పైడిరాజు, ఎమ్.శ్రీనివాసరావులు హాజరవ్వగా తొలుత ఎస్.ఆర్.రంగనాధన్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. అనంతరం ఆహుతులను సత్కరించారు.

ఈ క్యాక్రమంలో గ్రంధాలయాధి కారులు పివిఎన్ రాజు, ఎన్ వి నరసింహం, పివి రమణ, ఎమ్.పద్మావతి, జి.పైడిరాజు, కె.మల్లిఖార్జునరావు, యల్లయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు నీరు తొలగింపులో జీవీఎంసీ అలసత్వం



మధురవాడ : జివిఎంసి నాలుగో వార్డు పరిధి శివశంకర్ సహ్యాద్రి నగర్ కాలనీలో గత కొంతకాలంగా మురుగునీరు నిలిచిపోవడం వలన దుర్వాసనతో నానా అవస్థలు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జోన్ 1 కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసిన మురుగునీరు వెళ్లేందుకు చర్యలు తీసుకోకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మరింత మురుగు నీరు చేరిపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయని, దీంతో రోగాలబారిన పడుతున్నామని, ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు చొరవ చూపి మురుగునీరు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయ పితామహుని జయంతి వేడకలు



సింహాచలం : 72వ వార్డు పరిధి అడివివరం శాఖా గ్రంథాలయంలో గ్రంధాలయ పితామహుడు డా. ఎస్ ఆర్ రంగనాథన్ 127వ జయంతోత్సవాన్ని సొసైటీ ఫర్ ప్రమోషన్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీ మరియు అడివివరం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పబ్లిక్ లైబ్రరీస్ అధ్యక్షుడు పి ఎస్ ఎన్ మూర్తి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఎన్ రాధిక హాజరవగా గ్రంథాలయ అభివృద్ధి గురించి సొసైటీ అధ్యక్షులు కార్యదర్శి వివరించారు ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రిన్సిపల్ జీ వి ఎస్ ఎన్ ఆచార్యులు, ప్రధానోపాధ్యాయులు కే ఎస్ ఆర్ మూర్తి, పైడిరాజు, ఎం శ్రీనివాసరావు హాజరై తొలుత రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళుర్పించారు. అనంతరం ఆహూతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి పి వి ఎస్ ఎన్ రాజు, ఎన్ వి నరసింహం, పి వి రమణ ,పద్మావతి, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

## పెద్ద ఎత్తున ఈదుల్ జుహా నమాజ్ ఆచరించిన ముస్లిం సోదరులు

మర్రిపాలెం: ఉత్తర నియోజక వర్గం పరిది లో ముస్లిం సోదరులు సోమవారం ఉదయం బక్రీద్ వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఎన్ .ఏడీ కొత్తరోడ్ , కంచరపాలెం , మర్రిపాలెం తదితర ప్రాంతల్లో ఈద్‌గా ( ముస్లిం ప్రార్ధన స్థలం ) వేల సంఖ్యలో చేరుకున్న ముస్లిం సోదరులు పవిత్ర ఈదుల్ జుహా నమాజ్ ఆచరించారు . వేడుకలలో బాగంగా ఇమాం ( ముస్లిం మత పెద్దలు ) తక్బూర్ పఠించారు . అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శుభకాంక్షలు తెలుపుకున్నారు . ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున

దాన ధర్మాలు చేశారు. బైట్ ; ఈద్ నమాజ్ ఆచరించడానికి ర్యాలీ గ వెళ్తున్న ముస్లిం సోదరులు .



## గురుకుల పాఠశాలకు పెరుగుతున్న ఆదరణ

# ప్రతీ విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ



అనంతగిరి: పాఠశాల పెట్టిన కొత్తలో వస్తే త్రాగు నీరు లేకపోవడంతో మారుమూల ఉండడంతో ఈ పాఠశాలలో చేరేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తి చూపేవారు కాదు విద్యార్థుల సంఖ్య గత ఏడాది కంటే ముందు 200 నుంచి ఉండేది కాదు ప్రస్తుతం విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు వస్తున్నారు పాఠశాలలో గత ఏడాది సుమారు కోటి రూపాయలతోఅభివృద్ధి పనులు చేపట్టారు ప్రస్తుతం ఉన్న భవనంపైన కప్పివేసి ఇండోర్ స్టేడియంలో తీర్చిదిద్దారు విద్యార్థులు తాగేందుకు మినరల్ వాటర్ సదుపాయం కల్పించారు తాజాగా 1 , ఐదు కోట్ల రూపాయిలు మంజూరు అయ్యాయని వేణు ప్రసాద్, ప్రిన్సిపాల్, తెలిపారు.



ఇంతకు ముందు కంటే పాఠశాలలో అదనపు వసతులు నిమిత్తం ఇప్పటికే కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు తాజాగా 1.5 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని గతంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండేదని ఇప్పుడు పాఠశాలలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారని నాణ్యమైన విద్యను తనతోపాటు ప్రతి విద్యార్థి వ్యక్తిగత శ్రద్ధ చూపుతున్నామని గుమ్మ కోట గురుకుల ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ తెలిపారు.

# కంచరపాలెం సిఐ కృష్ణారావుకు బొడ్డేటి నాగు అభినందనలు



కంచరపాలెం: విశాఖ నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో ఉన్న కంచరపాలెం పోలీసు స్టేషన్‌కు కొత్తగా నియమితులైన సిఐ కృష్ణ రావుకు ఉత్తర నియోజకవర్గం 37వ వార్డు వైఎస్ఆర్ సీపీ అధ్యక్షుడు బొడ్డేటి నాగు మార్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం సిఐను కలిసిన సందర్భంగా నాగు మాట్లాడుతూ కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో పలు సమస్యాత్మక ప్రాంతాలు ఉన్నందువలన వాటిని ముందుగానే గుర్తించి ఆయా ప్రాంతాలలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వై యస్ ఆర్ సి పి 37వ వార్డు బీసీ సెల్ అధ్యక్షులు పి గణేష్ బూత్ కన్వీనర్లు పి అప్పారావు . కాంత రాజు (బుజ్జి ) వై యస్ ఆర్ సి పి నాయకులు భోగి నరసింగరావు, గోవింద్, గురూజీ తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 46వ వార్డు వాలంటీర్లుగా ఎంపిక అయిన అభ్యర్థులను అభినందిస్తున్న డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ , మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్ ఛార్జ్**

# బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించిన సీఎం జగన్



విశాఖపట్నం: బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పించే పక్షపాతిగా అవకాశం ఉన్న ప్రతి నామినేటెడ్ పోస్టులను, నామినేటెడ్ పదవులు కూడా 50 శాతం పైగా బీసీలకు అవకాశం కల్పించారు అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. నేడు మద్దిలపాలేం దరి పార్టీ కార్యాలయంలో ఎర్పాటు బిసి విభాగం కార్యవర్గ సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పేద బడుగు బలహీనవర్గాల బీసీలకు ఆదుకునే విధంగా ప్రభుత్వ పరంగా 50శాతం పైగా పోస్టులు ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు.

కోస్తా , ఉత్తరాంధ్ర బిసి విభాగం కన్వీనర్ మరియు రాష్ట్ర అధ్యయన కమిటీ సభ్యులు పక్కి దివాకర్ మాట్లాడుతూ గతంలో చంద్రబాబు పాలనలో బీసీలకు అన్యాయం జరిగితే నేడు వైయస్ జగన్ పాలనలో బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. విశాఖపట్నం పార్లమెంట్ బిసి విభాగం అధ్యక్షులు కె రామన్నపాత్రుడు మాట్లాడుతూ జిల్లా నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో సంక్షేమ పథకాలు చేపట్టి పథకాలను బీసీలకే కల్పించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు . పార్టీని నమ్ముకుని ఉన్న నాయకులకు కార్యకర్తలకు గుర్తించి రేపు జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారని, జాతీయ ప్రదాన కార్యదర్శి విజయసాయిరెడ్డి కూడా మొన్న జరిగిన సభలో బీసీలకే మేయర్ పదవి కేటాయిస్తామని స్పష్టం చేశారని తెలిపినట్లు గుర్తు చేశారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం విశాఖపట్నం పార్లమెంట్ అధ్యక్షులు కే రామన్నపాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఉత్తరాంధ్ర కోస్తా ఆంధ్రా బీసీ కన్వీనర్, బీసీ అధ్యయన కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పక్కి దివాకర్ అధ్యక్షత వహించారు.

కార్యక్రమానికి నగర బిసి అధ్యక్షులు సారిక ,జిల్లా అధ్యక్షులు కొటాన రాము ,బిసి నాయకులు రాయుడు శ్రీను ,యేవిఎస్ నాయుడు, బొడ్డేటి గంగామహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాండిక్స్ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సందర్శించిన డీసీసీబి చైర్మన్ యు.సుకుమార్ వర్మ (తేజ)



అచ్యుతాపురం : బ్రాండిక్స్ నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని డీసీసీబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ) సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరమన్నారు .కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ ఇటువంటి వైద్య శిబిరాలును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సుకుమార్ వర్మ కు బ్రాండిక్స్ భారత బాగస్వామి దొరస్వామి బ్రాండిక్స్ నిర్వహిస్తున్న సేవ కార్య క్రమాలు వివరించి ఆయన చేత పలువురికి కళ్లద్దాలు అందజేశారు.

# ఎస్డీఐలో అంతర్జాతీయ యువ దినోత్సవం

విశాఖపట్నం: ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం, జిల్లా యువజన సర్వీసుల శాఖ, విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఆరిలోవలో హిందుస్థాన్ పెట్రోలియం వారిచే నెలకొల్పబడిన స్కిల్ డెవలప్ మెంట్ ఇన్సిట్యూట్ లో అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన కె.వి.ఆర్.శైలజ (జిల్లా ఆరోగ్య శాఖ), రెహం ఉన్నీసా బేగం (గీతం యూనివర్శిటీ), అబ్దుల్ రకీబ్ (న్యాయ శాస్త్రం) లతో పాటు యూత్ ఐకాన్ గా పేరొందిన అనిమిష్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన సీనియర్ మేనేజరు మహేష్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా వున్న యువత అవసరాలను గుర్తులో పెట్టుకుని ఐక్యరాజ్యసమితి 2000 సంవత్సరం నుండి ఆగష్టు 12 ను యువ దినోత్సవంగా పాటిస్తోందని, ఈ ఏడాదిని విద్యాభివృద్ధి ద్వారా సామాజిక ప్రగతి ముఖ్య అంశంగా పాటిస్తోందని అన్నారు. క్షణికావేశాలకి లోనవుతున్న 15-24 ఏళ్ళ యువత ఆరోగ్య సమస్యలు తెచ్చుకుని, జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, వ్యసనాలకు మిత్రుల ప్రోద్భలాన్ని కూడా వద్దు చెప్పడం నేర్చుకోవాలని శైలజ ఉద్భోదించారు. న్యాయ పరిధిలో యువత తమ తమ హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకోవాలని రకీబ్ అన్నారు. 25 సంవత్సరాల క్రితమే సామాజిక ఆంక్షలను ఎదురొడ్డి, అవమానాలను, అవహేళనలను సమర్ధంగా ఎదుర్కొని ఉన్నత స్థితికి చేరిన వైనాన్ని రెహం ఉన్నీసా విశదీకరించారు. చివరగా మాట్లాడిన అనిమేష్ వర్మ కరాటే, కిక్ బాక్సింగ్ లలో అంచలంచెలుగా ఎదిగి, దేశానికి స్వర్ణ పతాకం సాధించిన ఘనత, ఎవరెస్టు శిఖరాన్ని దాదాపుగా అధిరోహించి, దళ సభ్యుడి ప్రాణ రక్షణకై, చివరి అంచు విజయాన్ని కాదనుకుని 7700 అడుగుల ఎత్తునుండి వెనుదిరిగిన కారణం, రోమాంచితంగా తెలియజేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన పోటిలలో విజేతలకు అతిధుల చేతులమీదుగా సెట్విస్ క్షేత్ర అధికారి సూర్య ప్రకాష్ అందజేశారు.

డాక్టర్ నరసింహ దాసు, కిరణ్ కుమార్, పల్లి శ్రీనివాస్ లతో పాటు సెట్విస్ సిబ్బంది, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో తీసిన కొన్ని ఫోటోలను జతపరచు చున్నాము.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# పెద్దాపురంలో బక్రీద్ వేడుకలు

పెద్దాపురం : పెద్దాపురం పట్టణంలో గల పలు మసీదులలో బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయంగా ముస్లిం పెద్దలు మసీదు లలో నమాజ్ కార్యక్రమాలు నిర్వహించి ప్రార్థనలు చేశారు. పట్టణంలో గల ముస్లింలు హాజరై వేడుకలు జరిపి ఆనందంగా గడిపారు.

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

# చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి డిమాండు

శ్రీకాకుళం : చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును కేంద్రప్రభుత్వం తక్షణమే ఆమోదించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.చంద్రపతిరావు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో హెూంలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీలకు తగిన న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీ మేరకు నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## నేడు పలు గ్రామాలలో

# రచ్చబండ కార్యక్రమం

- వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు అప్పారావు

సబ్బవరం : సబ్బవరం మండలం లోని బోది వలస, అయ్యన్నపాలెం, ఎల్లుప్పి గ్రామాలలో నేడు మంగళవారం ఉదయం 10 గంటలకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించబడును అని వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు తుంపాల అప్పారావు సోమవారం విలేకరులకు తెలిపారు ఈ రచ్చబండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు, మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన తెలిపారు కావున ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే ఈ రచ్చబండ కార్యక్రమంలో తెలిపితే తక్షణమే పరిష్కరిస్తామని అన్నారు కావున సబ్బవరం మండలం వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొంటారని ఆయన విజ్ఞప్తి చేశారు

# స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజలు

చోడవరం : రాష్ట్రంలోనే మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న చోడ వరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామికి జిల్లా కలెక్టర్ పి.వినయ్ చంద్ సోమవారం తెల్లవారుజామున విశేష పూజలు నిర్వహించారు. తన తల్లి గిరిజతో కలసి విఘ్నేశ్వర స్వామి వారి తొలి పూజలో పాల్గొని స్వామి వారికి పంచామృతాభిషేకాలు, చందనంతో ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

అంతకు ముందు తొలిసారిగా స్వామి వారి దర్శనానికి వచ్చిన కలెక్టరుకు దేవాదాయశాఖ ఈవో, యస్.వి.వి.సత్యనారాయణ మూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతి రావు తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలిలి స్వామి వారి ఆలయ విశిష్టతను వివరించారు. పూజ అనంతరం విఘ్నేశ్వర స్వామి ఫోటో అందచేసి, శాలువాతో సత్కరించి ప్రసాదం అందచేశారు.



**పూజ అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్ చంద్‌ను సత్కరిస్తున్న దేవాలయం ఈవో యస్.వి.వి.సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్.**

# జాతీయ రహదారి రోడ్డు మరమ్మతులకు కృషి - ఎమ్మెల్యే అధీప్ రాజు



సబ్బవరం : మండల కేంద్రంలోని అద్వానంగా తయారయిన జాతీయ హైవే ఎన్ హెచ్ 5 అనకాపల్లి - ఆనందపురం రహదారిని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే అదీప్ రాజు, వైసీపీ నాయకులు సబ్బవరం లో పర్యటించి అద్వానంగా తయారైన హైవే రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ సాయి నగర్ కోలనీ నుండి మండల కేంద్రం మూడు రోడ్ల కూడలి వరకు ప్రధాన రహదారి అద్వానంగా తయారై పెద్ద పెద్ద గోతులు పడిన అధికారులు పట్టించుకోలేదని అన్నారు ప్రధాన రహదారిపై మురుగు నీరు ప్రవహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా తయారయిందని అన్నారు గత ప్రభుత్వం మండల కేంద్రంలో ఉన్న ఈ ప్రధాన రహదారి గురించి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు తాను త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మత్తులకు డ్రైనేజీలకు తగు చర్యలు చేపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము వనం అచ్చం నాయుడు కోటాన కోటయ్య మండల సముద్రం కోటాన వెంకటరమణ కర్రి బాబు పల్లా కృష్ణ శరగడం రాము బి మహాలక్ష్మి నాయుడు టి శేఖర్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన స్వాబీ మొత్తీ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



అరకులోయ : అరకకువేలీ మండలం చినలబుడు గ్రామ పంచాయతీ పరిధిలో పక్కన కుడి గ్రామమునందు అనారోగ్యంతో మృతి చెందిన స్వాబీ మొత్తీ(55) భర్తకి శివ కాంచన గిరిజన స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కమీడీ అశోక్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి దూరియ ఆనంద్ కుమార్ చేతుల మీదుగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం చెక్కు ద్వారా గా అందించడం జరిగింది ట్రస్ట్ కార్యదర్శి (మొశ్య రంజిత్ కంవూర్) మాట్లాడుతూ గడచిన రెండు వారాల లోపు మా గ్రామ పంచా యతీ పరిధిలో ఐదుగురు మరణించడం జరిగింది కావున వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు తక్షణమే స్పందించి మా గ్రామ పంచాయతీ పరిధిలో గల అన్ని గ్రామాలకు దోమతెరలు మాలతీన్ పిచికారీ చేయించవలసిందిగా కోరడ మైనది ఈ యొక్క కార్య క్రమంలో సంస్థ చైర్మన్ పొద్దు మోహన్ రావు. ఎల్ లక్ష్మణ్ కుమార్ బి. ప్రాసద్ కే.రామన్న పాడి.రమేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జయపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ధర్మశ్రీ



**జైపాల్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**

చోడవరం : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ ఎస్.జయపాల్‌రెడ్డి కుటుంబసభ్యులును హైదరాబాద్ లలోని అతని నివాసంలో చోడవరం శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ సోమవారం కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా జయపాల్‌రెడ్డి కుమారుడు ఎస్.అరవింద్‌రెడ్డిని కలసి కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో జయపాల్‌రెడ్డితో తనకున్న అనుభవాలను, మంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుని సంతాపం తెలిపారు

.ఒక మంచి నేతను కోల్పో యామని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి

అచ్యుతాపురం : గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఎంపీడీఓ కార్యలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని సంఘ%శీ% గౌరవ అధ్యక్షులు,సిఐటియు కూంద్రపు సోము నాయుడు పిలుపునిచ్చారు.

సోమవారం ఆయన కార్మికులతో సమావేశాలు ఎర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని, వేతన బకాయిలు చెల్లించలేదన్నారు. గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు లేవన్నారు. కార్మికుల సమస్యలపై జరిగే ధర్నాలో మండ లంలో పంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



# మెట్టపాలెంలో పట్టపగలే దొంగతనం

పరవాడ : పరవాడ మండలము మెట్టపాలెంలో పట్టపగలే దొంగతనం జరిగింది. పరవాడపోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మెట్టపాలెంలో యస్.శ్రీను అచ్చుతాపురంలో షాపు ఉంది.

ఈయన యధావిధిగా సోమవారము ఉదయం షాపుకి వెళ్ళిపోయాడు.వాళ్ళు బార్య, పిల్లలు సింహచలం గుడికిచవెళ్ళారు. ఇదే అదునుగా చూసుకొని దొంగలు పదకుండునుండి ఒంటి గంటలోపు ఇంట్లో చొరబడి 3తులాలు బంగారాన్ని పట్టుకు పోయారు.

సంఘటనా స్థలాన్ని క్రైం ఏడిసిపి సురేష్ బాబు, సూర్యనారాయణ, ఎస్ఐ బి.రమణయ్య, క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. వీరు సమక్షంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# కస్తూర్బాలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు అవకాశం

ఇచ్ఛాపురం : కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో ఈ ఏడాది నుంచి అమలుచేస్తున్న ఇంటర్మీడియట్ కోర్సుల్లో చేరేందుకు కస్తూర్బా విద్యార్థులతో పాటు, ఇతర పాఠశాలల్లో చదివిన బాలికలకూ అవకాశమిస్తామని సర్వశిక్ష అభియాన్ జిల్లా పథకం అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. ఇచ్ఛాపురం కస్తూర్బా బాలికా విద్యాలయాన్ని సందర్శించారు. తొలుత విద్యార్థినుల హాజరు, ఉపాధ్యాయుల వివరాలను పరిశీలించారు. అనంతరం భోజనాలయ కేంద్రంలో ఉండే సరకుల నిల్వలు దస్త్రాలతో పోల్చి చూశారు. తాజా కూరగాయలను వినియోగించాలని, మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థినులు ఆరోగ్యంగా ఎదిగేందుకు అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. వారి ఆరోగ్యంపై ద ృష్టిపెట్టాలన్నారు. కార్యాలయంలో దస్త్రాలను పరిశీలించారు. ఈ ఏడాది పదోతరగతిలో పది పాయింట్లు వచ్చేలా క ృషి చేయాలని ఉపాధ్యాయులకు లక్ష్యాలను ఇచ్చారు. ఇంటర్మీడియట్ కోర్సుల అమలుపై స్పష్టత ఇచ్చారు. ఈ నెలాఖరు వరకూ ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు అవకాశం ఉందని చెప్పారు. బయట పాఠశాలల్లో పదోతరగతి చదివి ఉత్తీర్ణులైన బాలికలు కూడా ఇక్కడ ప్రవేశానికి అర్హులేనన్నారు.

## బ్రాండిక్స్‌లో ఐదేళ్లు పూర్తిచేసుకున్నందుకు

# రూ. 10వేల నగదు అందించిన దొరస్వామి



యలమంచిలి : బ్రాండిక్స్ అపెరల్ సిటీ పరిధిలో బ్రాండిక్స్ యూనిట్ 1లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యోగుల అందరికీ మొత్తం 171 మంది ఉద్యోగులకు ఉద్యోగినిలకు సోమవారం ఉదయం బ్రాండిక్స్ ఇండియన్ పాట్నర్ దొరస్వామి చేతుల మీదుగా ఒక్కొక్కరికి 10 వేలు రూపాయలు నగదు మెడల్స్ బహూకరించడం జరిగింది.

ఈ సందర్భంగా 10 వేలు అందించడంతో ఉద్యోగులు బ్రాండిక్స్ కంపెనీ ఉద్యోగులను సొంత కుటుంబంలా చూసు కుంటూ మంచి లక్ష్యంతో కంపెనీ పని చేస్తుందని ఉద్యోగులను దొరస్వామి అభినందించారు.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VISAKHAPATNAM**
**Dispute. No. 131/2018**

**BETWEEN:**
**M/s.Kapil Chits (Kosta) Pvt. Ltd,**
**Waltair Branch, Visakhapatnam ... Disputant**
**AND**
**Sri.V.Balanna & Others ...Opponents**

**OP-2 : Pujari Govindu, S/o.Ramachandru (Late), Hindu, Aged 36 years, R/o.H.No.10, Durgaguda, Munchingiput (Village, Post & Mandal), Visakhapatnam (District)-531040.**
**OP-3 : Chenda Raghumani, W/o. Chenda Haribondu (Late), Hindu, Aged 39 years, R/o. Near by Saibaba Temple, Opp: MRO Office, Munchingiput (Village, Post & Mandal), Visakhapatnam (Dist).**
**OP-5 : Kottaku Dasayya, S/o. Mallayya, Hindu, Aged 35 years, R/o.D.No.1-106, Kotha Rudakota, Patha Rudakota, Rudakota (Post), Pedabayalu (Mandal), Visakhapatnam (District).**

**NOTICE**

Please take notice that the above named Disputant has instituted the above Dispute against for you recovery of Dispute amount with subsequent interest and costs, and the Honourable Court order notice to you through this publication. Hence you are here by Noticed to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above Dispute on **05-09-2019 at 11.00 A.M** in default of your appereance on that day the Dispute will be heard and determined in your absence.

**Adjournment Date : 05-09-2019**

**Sri. A.VENKATESWARA RAO,**
**& Sri.P.SATYANARAYANA,**
**ADVOCATES,**
**VISAKHAPATNAM.**

**In the Hon'ble Court of the IVth Addl. Junior Civil Judge at Visakhapatnam.**
**OS 267/2019**

**Between:**
**Ganta Pakir Swamy ...Plaintiff**
**And**
**V.S.M.S Achari & Another ...Defendants**

**SUMMONS**

**To**
**2nd Defendant (D-2)**
**Vinjamuri Latha**
**W/o.V.S.M.S.Achari**
**Plot No.130, Sec-8,**
**MVP Colony, Visakhapatnam.**

Take notice that the above named plaintiff has filed the above suit OS 267/2019 against the defendants. The Hon'ble Court has been pleased to direct you to appear in the above mentioned suit in the above mentioned Hon'ble court either in person or by a pleader duly instructed by you (2nd Defendant) and answer all meterial questions relating to the above matter on **13-08-2019 at 10.30 AM.** in default of your appearance on the above mentioned date the suit will be heard and determined in your absence.

**(By Order of the Hon'ble Court)**

**G.Kumara Swamy**
**M.A BL**
**Advocate**
**Akkayyapalem**
**Visakhapatnam-16.**
**Cell No: 9849932831**

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 84వ వార్షికోత్సవం

**పతాకావిష్కరణ చేస్తున్న అప్పలనాయుడు**



యలమంచిలి : ఏఐఎస్ఎఫ్ 84వ వార్షికోత్సవ సందర్భంగా యలమంచిలి బిసి కాలేజ్ హాస్టల్‌లో ఏఐఎస్ఎఫ్ పతాకావిష్కరణను జిల్లా అధ్యక్షుడు వై. అప్పలరాజు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉద్యమంలో ఉద్భవించి పోరాటాలలో రాయిదేవి సామ్యవాద సమాజ స్థాపన కోసం అవిరళ త్యాగాలలో ఉద్యమాన్ని నిర్మిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని స్వాతంత్ర్యము మా జన్మహక్కు అని భారతజాతి ఎలుగెత్తి నివసిస్తున్న తరుణంలో పొత్తిళ్ళలోనేఏ పిడికిలి బిగించి 1936 ఆగష్టు 12న ఉత్తరప్రదేశ్‌లో లక్నో రాజధానిలో ఏర్పడిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఇప్పటికీ విద్యార్థుల సమస్యల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తుందని భవిష్యత్‌లో మరెన్నో ఉద్యమాలకు విద్యార్థులు అందరూ ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ జిల్లా కన్వీనర్ ఓ. మాణిక్యం, నాయకులు సోమేష్, కోటి, లత, హిందు, గంగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తాండ్రపాపారాయుడు వెలమ సంఘం అధ్యక్షుడిగా బర్ల రమణ ఏకగ్రీవ ఎన్నిక



సబ్బవరం : సబ్బవరం తాండ్ర పాపారాయుడు వెలమ సంఘం అధ్యక్షుడిగా బర్ల రమణ ఎన్నుకున్నారు సబ్బవరం మేజర్ పంచాయతీ పరిధిలో గల కొప్పల వెలమ్ సామాజిక వర్గం నేతలు రాజకీయాల కతీతంగా స్థానిక నూకాలమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో జిల్లా వైసిపి బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము అధ్యక్షతన తాండ్రపాపారాయుడు వెలమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెలమ సంఘం నూతన అధ్యక్షుడిగా బర్ల రమణ (సబ్బవరం) ఉపాధ్యక్షుడిగా గంది దేముడు (గోర్లివాని పాలెం) ప్రధాన కార్యదర్శిగా గంది కనకరాజు (జోడు గుళ్ళు) కార్యదర్శిగా బొడ్డు నాగేశ్వరరావు, కోశాధి కారిగా బైలిపూడి దేముడుబాబు (ఆదిరెడ్డి పాలెం) సంయుక్త కార్యదర్శిగా గొర్రె శ్రీనివాస్ (పెద నాయుడుపాలెం)ఎన్ని కాగా కార్యవర్గ సభ్యులుగా కోటాన కోటేశ్వర రావు వెన్నెల సన్ని బాబు గొర్లి కృష్ణమ నాయుడు గొర్లి ఉమామహేశ్వరరావు రెడ్డి రామునాయుడు ఎన్నుకున్నట్లు ప్రకటిం చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు బర్ల రమణ మాట్లాడుతూ కొప్పల వేలమ సంగం సామాజిక వర్గానికి సంబంధించిన అన్ని సమస్యలను రాజకీయం అతీతంగా పరిష్కరించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కోటాన అప్పారావు కోటన్ కోటయ్య మండల సముద్రం ఆదిరెడ్డి పోతురాజు మడ్డు సూర్యనారాయణ బోకం సత్యనారాయణ గొర్లి క ృష్ణ చైతన్య సబ్బవరపు సత్యనారాయణ (బుజ్జి) సబ్బవరపు సత్యనారాయణ (లాయర్) పరవాడ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# ఆశావర్కర్ల సమస్యలు తక్షణం పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆశావర్కర్ల జిల్లా యూనియన్ నాయకులు

### యూనియన్ జిల్లా అధ్యక్షురాలు - కురచా వరలక్ష్మి

చోడవరం : జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణం పరిష్కరించాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కురచా వరలక్ష్మి డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక బాలికోన్నత పాఠశాల ఆవరణలో సోమవారం ఆశావర్కర్లతో కలసి ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి 10 వేల రూపాయల గౌరవ వేతనం ప్రకటించి రోజులు గడుస్తున్నా అవి అమలు కాలేదని, ఆశా వర్కర్లకు ఈ ఏడాది జనవరి నుంచి 7, 8 నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతూ, కుటుంబం గడవటానికి అప్పులు చేసుకోవాల్సి వస్తుందన్నారు. అలాగే ఆశా వర్కర్లకు పనిని బట్టి ఎ,బి,సి గ్రేడింగ్ పాయింట్లు వేసి వేతనాలు ఇస్తామని ఇటీవల పలు దినపత్రికలలో వార్తలు వస్తున్నాయని, అలాగే విద్యార్హత లేని వారిని, ముసలివారిని తీసేస్తామం టున్నారని, ఆశా వర్కర్లుగా ఏళ్ల తరబడి పనిచేసిన వారిని ఇలా వివిధ రకాల సాకులతో విధుల నుంచి తొలగిస్తా మనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇటీ వల కాలంలో ఆశా వర్కర్లకు గ్రామాలలోను స్థానిక నాయకుల నుంచి వేధింపులు, బెదిరింపులు ఎక్కువ అవుతున్నాయని, ఇలాంటి వాటిని యూనియన్ తరపున ఖండిస్తున్నా మన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షురాలు బొద్దాన రామలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సి.ఐ.టి.యు మండల అధ్యక్షు రాలు గూనూరు వరలక్ష్మి మాట్లాడుతూ స్కీమ్ వర్కర్ల సమ స్యలు పరిష్కారం కోరుతూ ఈ నెల 26న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వర్క ర్లంతా పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎఫ్.ఐ, జిల్లా కార్యదర్శి ఎస్.వి.నాయుడు, ఆశా వర్కర్ల యూనియన్ నూతన కార్యవర్గం సభ్యురాలు తార తదితరులు పాల్గొన్నారు.

# కైట్స్ కళాశాల10వ వార్షికోత్సవ వేడుకలు



అచ్యుతాపురం : స్థానిక కైట్స్ జూనియర్ ,డిగ్రీ కళాశాల 10వ వార్షికోత్సవ, ప్రెషర్స్ డే వేడుకలు సోమ వారం మండల కేంద్రమైన అచ్యుతా పురంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ జి లక్ష్మ ణరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఉజ్వల భవిష్యత్ కు పునాదులు వేసుకొని క్రమశిక్షణ ,పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు .విద్యార్థులు సైబర్ నేరాలు పై అప్రమత్తంగా ఉండి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. మరో అతిథి ఏపిఎస్ఎస్ డి సి జిల్లా మేనేజర్ చాముండేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏపిఎస్ఎస్ డి సి ద్వారా అందిస్తున్న తరగతులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ ఆర్ చిరంజీవి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ అప్పలనాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏ సన్యాసిరావు ,డైరెక్టర్స్ ఎస్ నాగేశ్వరరావు, వి.ప్రసాద్, ఏ శంకరరావు, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు, పారిశ్రామికవేత్త రమణబాబు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో టీడీపీ గెలుపే లక్ష్యం



పెద్దాపురం : త్వరలో రానున్న జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలలో 'తెలుగుదేశం పార్టీ' గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని పెద్దాపురం టీడీపీ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. సోమవారం స్థానిక కొప్పెల వెలమ సంక్షేమ సంఘం సమావేశం హాలులో జరిగిన, పెద్దాపురం నియోజకవర్గ సమ న్వయ కమిటీ సర్వసభ్య సమావేశంలో చినరాజప్ప కార్యకర్తలను ఉద్ధేశించి ప్రసంగించారు.

పార్టీ ఓటమికి ఎవరూ నిరాశ, నిస్పృ హలకు గురికావద్దని, పార్టీకి క్షేత్రస్థాయిలో గెలుపుకి కార్యకర్తలు ఉన్నారని, ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ, తిరిగి అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేయాలని కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాల ప్రజలకు చేరడం మొదలగు అనేక విషయాలపై చినరాజప్ప వివరించారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త కమ్మెల సుబ్బారావు, స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయానికి క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఆచరించవలసిన, తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరంగా సభలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి శీనుబాబు, అడబాల కుమారస్వామి, తోటకూర శీను, కె.వి.శ్రీనివాసరావు, రంథి సత్య నారాయణ, పప్పల రామకృష్ణ, కాకినాడ రామారావు, కురుపూరి రాజు, మాజీ ఛైర్మన్ రాజ సూరిబాబురాజు, నియోజకవర్గం నుండి సుమారు 200మంది టీడీపీ కార్యకర్తలు హాజరైనారు.

# చోడవరంలో ద్వారకమాయి సేవ సమితి స్వచ్ఛ భారత్



చోడవరంలో మొక్కలు నాటుతున్న ద్వారకామాయి సేవా సమితి సభ్యులు

చోడవరం : చోడవరం పట్టణ శివారు వెంకయ్యగారిపేటలో షిర్డీసాయి ద్వారకమాయి సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా రహదారి పక్కన, ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి చోడవరం పట్టణాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేం దుకు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు దేవరపల్లి చంటి, దొడ్డి శ్రీనివాస్, పోతల శ్రీను, హరి, కన్నయ్య, ఇతర స్థానిక యువకులు, విద్యార్థులు స్వచ్ఛంధంగా పాల్గొన్నారు.

# చెట్టును ఢీకొని ద్విచక్రవాహనదారునికి తీవ్ర గాయాలు

చోడవరం : చోడవరం - వడ్డాది ప్రధాన రహదారిలో లక్ష్మిపురం, మారకమ్మ రేవు సమీపంలో రోడ్డుపక్కన చెట్టును ఢీ కొన్న ప్రమాదంలో చీడికాడ మండలం చుక్కపల్లి గ్రామానికి చెందిన పేరపు వెంకటరమణకు తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వడ్డాది నుంచి చోడ వరం వైపు తిరిగి వస్తుండగా...

ద్విచక్రవాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో అతని తల, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న వారు 108కు, చోడవరం పోలీసులకు సమాఛారం అందిం చడంతో పోలీసులు అంబు లెన్సు సిబ్బంది చేరుకుని క్షత గాత్రునికి ప్రాథ మిక చికిత్స అందించి అనకాపల్లి ఎన్.టి.ఆర్, ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఉచిత బియ్యం పంపిణీకి ఏర్పాట్లు



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గంలో కో-ఆపరేటివ్ స్టోర్స్ ద్వారా రేషన్ కార్డుదారులకు అందించే 20 కేజీల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసేందుకు గాను పరిపాలనా ధికారి శివరాజ్ మీనా ఆదివారం గొడవన్ ఉన్న బియ్యాన్ని నాణ్యత పరిశీలించారు యానాంలోని రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల ఎరుపు రంగు రేషన్ కార్డు కు 20 కేజీల బియ్యం, పసుపు రంగు కార్డుకు పది కేజీల బియ్యం అందించవలసి ఉన్నప్పటికీ గత కొన్ని నెలలుగా ఈ బియ్యాన్ని అందిం చేందుకు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అనుమతులు లభించకపోవడంతో పంపిణీ నిలిచిపోయింది ఎట్టకేలకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కృషితో మార్చి నెలకు సంబంధించిన బియ్యాన్ని అందిం చేందుకు గాను అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# 16 నుంచి ఏపీ ఐ.సెట్-2109 వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ

ఎచ్చెర్ల : 2019-20 విద్యాసంవత్సరంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు ఏపీ ఐ.సెట్-2019 వెబ్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈ నెల 16వ తేదీ నుంచి కుశాలపురం పంచాయతీలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళా శాలలో జరుగుతుందనిజిల్లా సమన్వయకర్త జి.రాజేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ 16వ తేదీన 1 నుంచి 8 వేలు, 17వ తేదీన 8001 నుంచి 19000, 18వ తేదీన 19001 నుంచి 31000, 19వ తేదీన 31001 ర్యాంక్ నుంచి చివరి ర్యాంక్ వరకూ విద్యార్థులు ధ్రువ పత్రాల పరిశీలనకు హాజరుకావాలన్నారు. ధ్రువ పత్రాల పరిశీలన పూర్తయిన విద్యార్థులు 19వ తేదీ నుంచి 21 వరకూ వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని తెలిపారు.

# రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కంచిలి : ఉద్దానం ప్రాంతంలో తుపాన్ల వల్ల కొబ్బరి తోటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఉచితంగా కొబ్బరిమొక్కలు అందజేయడంతో పాటు, వాటి పెంపకానికి కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వైకాపా మండలపార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం తెలియజేశారు.

# ఎవరినీ నిందించాల్సిన పనిలేదు: రాహుల్



తిరువనంతపురం: ప్రకృతి విపత్తును కూడా రాజకీయం చేయాలనుకోవడం లేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. అందరి సమిష్టి కృషితో కేరళ ప్రజల కష్టాలు తీర్చాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలు, వరదలతో కేరళ అతలాకుతలం అవుతున్న విషయం తెలిసిందే. గతేడాది రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసిన వరదల ప్రభావం నుంచి పూర్తిగా తేరుకోకముందే వరణుడు మరోసారి కేరళను ముంచెత్తుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పటికే అక్కడ దాదాపు 60 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ ఆదివారం నుంచి తన సొంత నియోజకవర్గం వయనాడ్‌లో పర్యటిస్తున్నారు. బాధితులను పరామర్శిస్తూ వారికి భరోసా ఇస్తున్నారు.

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ...ప్రకృతి విపత్తులకు ఎవరినీ నిందించాల్సిన పనిలేదన్నారు. వాటర్ బాటిళ్లు, చాపలు, ధోతీలు, పిల్లల దుస్తులు, సబ్బులు, తిను బండారాలు, డెటాల్, సానిటరీ న్యాప్‌కిన్స్, బ్లీచింగ్ పౌడర్ తదితర సామాగ్రి పంపి వరద బాధితులను ఆదుకోవాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈద్ సందర్భంగా సహోదరులకు సహాయం చేసి పండుగ ప్రాశస్త్యాన్ని చాటుకోవాల్సిందిగా సూచించారు. కాగా లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా రాహుల్ గాంధీ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేసిన సంగతి తెలిసిందే. గాంధీ కుటుంబానికి కంచుకోటగా ఉన్న ఆమేథీ(ఉత్తరప్రదేశ్) నియోజకవర్గంలో ఓటమి చెందగా.. కేరళలోని వయనాడ్‌లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. ఇక వరద సాయం కోసం రాహుల్ ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోదీతో చర్చించిన విషయం విదితమే.

## సైబర్ నేరాలపై అవగాహన



భీమునిపట్నం: సైబర్ నేరాలు ఇటీవలే పెరిగిపోతోందనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భీమిలి సి.ఐ జి.శ్రీనివాస్ అన్నారు. తగరపువలస పుట్ బాల్ గ్రౌండ్ లో ఉన్న కళ్యాణమండపం దగ్గర సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఒకొక్క టి గా వెలుగులోకి వస్తున్నాయనీ తెలిపారు. ఎక్కువగా తాళం వేసే.ఇళ్లల్లోనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయనీ చెప్పారు. అందుకే ఎవరైనా వేరే ప్రాంతాలకు వెళ్ళినపుడు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని. ఆపరిచిత వ్యక్తులు మీకు కనబడినపుడు వెంటనే పోలీసులకు చెప్పాలనీ అన్నారు. అంతేకాకుండా ఎవరికైనా ఫోన్ లో బ్యాంకు ఖాతా నంబర్, ఎటిఎం నంబర్ ఇవ్వరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ రాంబాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి రాంబాబు వర్ధంతి



భీమునిపట్నం: టీడీపీ మాజీ అధ్యక్షుడు పాలకుర్తి రాంబాబు 5 వ వర్ధంతి కార్యక్రమం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకుర్తి రాంబాబు సేవలను, ఆయన మంచితనం గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పల రమేష్, భీమిలి డివిజన్ గంటానూకరాజు, చిలకా నర్సింగరావు,కోసూరి రాంబాబు, తమ్మిన సూరిబాబు, రవ్వ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ పోటీలు

భీమునిపట్నం: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి ఆధ్వర్యంలో వివిధ పాటశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి వ్యాసరచన, చిత్ర లేఖనం, వకృత్వ, దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. ఈ పోటిలల్లో సుమారు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ పాటశాల ఉపాధ్యాయులు న్యాయ నిర్ణేతలు గా వ్యవహించారు. ఈ పోటీలను ఆదర్శ హిందీ ప్రేమీ మండలి గౌరవ అధ్యక్షుడు మరియు భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం ఉండాలని అన్నారు. ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్.కృష్ణారావు మాట్లాడుతూ విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు బహుమతులు అందజేస్తామని చెప్పారు.

## ఘనంగా నగర పార్టీ సమన్వయకర్తల సమావేశం



విశాఖపట్నం: ఈ రోజు విశాఖ నగర పార్టీ కార్యాలయంలో నగర పార్టీ అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస అధ్వర్యంలో నగర పార్టీ సమన్వయ కర్తల సమావేశం జరగింది. ఈ కార్యక్రమంలో నగర కమిటీలు పనితీరు, జి.వి.ఎం.సి ఎన్నికలు గురుంచి చర్చ ఇచ్చండం జరిగింది. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో గెలుపే ద్యేయంగా పనిచేయాలని పలికారు. ఈ కార్యక్రమంలోవి.ఎం.ఆర్.డి చైర్మన్ ద్రోణం రాజ్ శ్రీనివాస్ , శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి , గుడివాడ అమర్నాద్, అదిప్ రాజ్ , మాజీ శాసన సభ్యులు మళ్ళ విజయ ప్రసాద్ , రాష్ట్ర పార్టీ అదనపు కార్యదర్శి శ్రీ పక్కి దివాకర్ , రవికుమార్ రెడ్డి , రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్ రెడ్డి , ఝాన్ వెస్లీ తదితరాలు పాల్గొన్నారు.

## వార్డు వాలంటీర్ల నియామక పత్రాలు పంపిణీ



భీమునిపట్నం: సోమవారం తగరపువలస శ్రీనివాస కల్యాణ మండపం దగ్గర భీమిలి జోనల్ కమీషనర్ సి హెచ్ గోవింద రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్డు వాలంటీర్ల శిక్షణా తరగతులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ,యువజన శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరై అక్కడ వాలంటీర్లకు నియామక పత్రాలు అందజేశారు.తదుపరి వార్డు వాలంటీర్లతో వారి భాద్యతలను నిస్వార్థంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నెరవేర్చే విదంగా సమాజ సేవ నిస్వార్థముగా చేయాలని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువతకు ప్రాధాన్యత ఇస్తూ ఆయన అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనాలుగు లక్షల మందికి ఉపాధి అవకాశం కల్పించడం చిన్న విషయం కాదని రాష్ట్రంలోఉన్న నిరుద్యోగ సమస్యని తగ్గించే దిశగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం గర్వ కారణమని అన్నారు. భీమిలి జోన్ లో 28 వార్డులలో 320 మందికి ఉద్యోగం కల్పించే అవకాశం ముఖ్యమంత్రి జగన్ నాకివ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వార్డు వాలంటీరు అంటే ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి అని అన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వం 10 లక్షల మందికి నిరుద్యోగ భృతి చెల్లిస్తామని మోసం చేసారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్ పాదయాత్రలో గమనించిన ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, అందులో భాగమే ఈ వార్డు వాలంటీర్లు, గ్రామ వాలంటీర్ల నియామకం అని అన్నారు. ఈ ప్రభుత్వం యువతకి ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని ఈ దేశం యొక్క భవిష్యత్ యువత మీద ఎక్కువగా ఉంటుందని అన్నారు. యువత ప్రతి ఒక్కరు తమ ఆలోచన విధానాన్ని మార్చుకొని స్వయం ప్రతిపత్తి కలిగి ఉండాలని అన్నారు. మనిషి జీవితంలో ఉన్నత స్థాయి లోకి రావటానికి స్వయం ప్రతిపత్తి గల వ్యాపారాలు చేసి జాబ్ మేకర్స్ అవ్వాలని ఇందుకు గాను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా అక్కడకు శిక్షణకు వచ్చిన వార్డు వాలంటీర్లతో మాట్లాడించారు. వార్డు వాలంటీరు డొప్ప. శ్రీను మాట్లాడుతూ తమకు చెల్లించేది జీతం కాదని గౌరవ వేతనం అని అన్నారు. అలాగే తమకి ఇచ్చే నియామక పత్రం అధికారం కాదని బాధ్యత అని అన్నారు. అనంతరం మంత్రి స్థానిక జూట్ మిల్లు సమస్యపై మాట్లాడారు. ఈ మిల్లు నడవకపోవటం వల్ల కార్మికులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని వారి సమస్యలు తీర్చే విధంగా కార్మిక సంఘాల తో మాట్లాడానని ఒక ఏడాదిలో సుమారు 25 కోట్లు బకాయిలు తీర్చమని యాజమాన్యంతో చెప్పామని అందుకు సానుకూలంగా స్పందించారని త్వరలోనే ఈ సమస్య తీరేవిదంగా కృషి చేస్తామని అన్నారు. ఈ ఐదేళ్లు ఒక తండ్రిలాగా, అన్నలాగా, కులాలకు మతాలకు అతీతంగా అండగా ఉంటానని యువతకు ఈ ప్రభుత్వంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ గోవిందరావు, యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ నక్క. సరోజిని, టి పి ఆర్ ఓ శ్రీనివాస్, వైసీపీ నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి,, మాజీ కౌన్సిలర్లు అక్రమాని రామునాయుడు, మైలపల్లి లక్ష్మణరావు, పాసి. స్వర్ణలత,కదిరి ఎల్లాజీ, జగ్గుపల్లి ప్రసాద్, ఎల్లపు.సత్యారావు జీరు.వెంకట రెడ్డి, భాస్కర్ రెడ్డి,గుండాసు. మధునాయుడు, అల్లిపిల్లి.నరసింగరావు, వాసుపల్లి.కొండబాబు, చెల్లూరి.గౌరినాయుడు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషి చేస్తా

### మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు





భీమునిపట్నం: రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన శాఖా మాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సోమవారం బక్రీద్ సందర్భంగా తగరపువలస 8వ వార్డులో ఉన్న మసీద్ ను సందర్శించి, ముస్లిం లకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భ ంగా ముస్లిం సోదరులు తమ డిమాండ్లను తెలిపారు. తగరపువలస లో కబేలా లేక చాలా ఇబ్బందిగా ఉందని తగరపువలసలో కబేలా ఏర్పాటు చేయాలని, శ్మశాన వాటిక లేదని తదితర సమస్యలు గురించి తెలిపారు. దాంతోపరిష్కారం కోసం కృషి చేస్తానని మంత్రి చెప్పారు. అనంతరం 2వవార్డు లో ఉన్న జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల లో ఉన్న మహిళా డిగ్రీ కళాశాల తరగతి గదులు ప్రారంభించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో కొత్తగా పెట్టిన అంబేద్కర్ విగ్రహంను ప్రారంభి ంచారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముత్తెంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మనం స్వేచ్ఛగా ఉంటున్నామంటే అప్పుడు అంబేద్కర్ కృషియేనని, అంబేద్కర్ విగ్రహం ప్రతీ గ్రామంలో ఉండేటట్లు చూడాలని చెప్పారు. వైకాపా ప్రభుత్వం మహిళలకు 50% రిజర్వేషన్ కల్పించనున్నట్లు తెలిపారు. మద్య నిషేధం ఎత్తి వేసే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కృషి చేయనున్నట్లు చెప్పారు. బక్రీద్ పండుగ నాడు అంబేద్కర్ విగ్రహం ప్రారంభించడం భిన్నత్వంలో ఏకత్వం అని అన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం దాతలైన దంపతులను సత్కరించారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, ఇప్పుడు ప్రారంభించిన డిగ్రీ కాలేజ్, పిజి అయ్యేవిధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ హైస్కూల్ లో ఇద్దరు కు ఐఐఐటీలో సీట్లు వచ్చాయని తెలిసి వారిని అభినందించారు. అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా ఈ అంబేద్కర్ విగ్రహం పెట్టినట్లు విగ్రహదాత శొంట్యాన చక్రవర్తి తెలిపారు. కొండపేట లో ఉన్న హైస్కూల్ లో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ప్రారంబించిన ఘనత శొంట్యాన ఫ్యామిలీ కే దక్కినట్లు తెలిపారు. మా తండ్రి గురునాథ్ ఎంతో సహాయం చేసేవారని అలాంటి వారి కి కుమారుడుగా జన్మించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో తగరపువలసలో సహాయం చేయడానికి శొంట్యాన చారిటబుల్ ట్రస్ట్ ముందుంటుందని చెప్పారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, డిఇఓ లింగేశ్వర రెడ్డి , భీమిలి జోనల్ కమిషనర్ సి.హెచ్ గోవిందరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కరుణాకర్ రెడ్డి, బాస్కరరెడ్డి, జగ్గుపల్లి ప్రసాద్,ఉప్పాడ.నాగేశ్వరరావు,జీరు వెంకట రెడ్డి, వార్డ్ ప్రెసిడెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవీగా రత్నగిరి వనదుర్గమ్మ



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై వనదేవతగా పూజలు అందుకొంటున్న వన దుర్గమ్మ వారి శ్రావణమాసోత్సవాలు మూడవ రోజు సోమవారం అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనము ఇచ్చారు.అయితే అమ్మవారి ఆలయంలో ఉదయం జపములు,పారాయణలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.వైదిక కార్య క్రమాలు ఆలయ అర్చకులు కంచిభట్ల. చిన్నవరదయ్య ఆద్వర్యంలో జరిగాయి. అమ్మవార్ని అధిక సంఖ్యలో భక్తులు,గ్రామస్థులు దర్శించుకున్నారు.

### గుమ్మకోట గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### ప్రిన్స్‌పాల్ వేణు ప్రసాద్



అనంతగిరి: మండల కేంద్రానికి మారుమూల పంచాయితీ గుమ్మకోట, ఇక్కడే గురు కుల పాఠ శాల ప్రభుత్వం ఏర్పాటు చేశారు, గుమ్మ కోట పేరు చెప్పగానే మారుమూల ప్రాంతం వెళ్ళటం రావటం చాలా కష్టం విద్యార్థులను చేర్పించిన, తాగు నీరు లేకపోవడంతో చాలీ చాలని వసతితో విద్యార్థులు ఇబ్బంది పడేవారు నేడు గురుకుల పాఠశాల అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది ఇప్పటికే కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు శక్తి భవనము అందుబాటులోకి రాగా తాజాగా భవనంతో పాటు అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 1.5 కోట్లు మంజూరు చేసిందని ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ తెలిపారు,గుమ్మ కోట గురుకుల పాఠశాలలో 300 మంది విద్యార్థులు ఉన్నారు పదేళ్ల క్రితం ప్రారంభమైన గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు ఉండేవి అదనపు గదుల నిర్మాణానికి ఐదేళ్ల కిందట ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన పనులు మందకొడిగా సాగడంతో చాలీచాలని వసతులతో విద్యార్థులు ఇబ్బందిపడేవారు ఎట్టకేలకు అదనపు భవనము గతేడాది అందుబాటులోకి వచ్చింది కొంతమేర సమస్య ఉన్నప్పటికీ అదనపు గదులు అవసరమని పాఠశాల ప్రిన్సిపల్ వేణు ప్రసాద్ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు ప్రహరీ గోడ లేకపోవడంతో రాత్రి సమయాల్లో క్రూర జంతువులు వచ్చినట్లయిన విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతారని పేర్కొనడంతో పాడేరు ఐటీడీఏ పీవో, డికె, బాలాజీ ,స్పందించిరు 1,5 కోట్లు నిధులు మంజూరు చేశారని ప్రిన్సిపాల్ వేణుప్రసాద్ విజయ భాను ప్రతినిధికి తెలిపారు,

# సత్యదేవుడిని దర్శించిన ఎంపీ కృష్ణంరాజు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని నర్సాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు కుటుంబ సభ్యులతో దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎం.వి.సురేష్ బాబు, చైర్మెన్ ఐ.వి.రోహిత్ ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఈవో సురేష్ బాబు స్వామివారి ప్రసాదమును అందజేశారు.

## నాటకాలకు ఆదరణ తగ్గలేదు

### నంది అవార్డు గ్రహీత రామలింగస్వామి



విశాఖపట్నంః పౌరాణిక, సాంఘిక నాటకాలకు ఆదరణ తగ్గలేదని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలు నాటక రంగాన్ని ప్రోత్సహిస్తూ అన్ని రకాల సహాయ సహకారాలను అందించాలని ప్రముఖ రంగస్థల నటుడు, రచయిత, రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత మీగడ రామలింగ స్వామి పేర్కొన్నారు. పీపుల్స్ ఫర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు హిమ వెంకటేశ్వరి సారథ్యంలో ప్రతీ నెలా రెండో శనివారం నాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్నారని, ఆరు నెలలకొకసారి సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఉత్తరాంధ్ర పౌరాణిక, సాంఘిక ఏకపాత్రాభినయాల ద్వారా ద్వారానగర్ పబ్లిక్ లైబ్రరీలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలంని అతిధులుగా ప్రముఖ నటులు, రచయితలు పాల్గొన్నారు.



ఈ నెల 14 నుంచి ప్రిజమ్స్ సంస్థ పౌర గ్రంధాలయంలో ఇంటర్ మున్సిపల్ స్కూల్ కాంపిటీషన్ 2019 పోటీల బ్రోచర్ విడుదల చేస్తున్న ముక్క శ్రీనివాసరావు, పవన్‌కుమార్, ఎ విజయ్‌కుమార్, పైలా మధు, మహేష్, లావణ్య యుగంధర్ ధనరాజ్, తేజేశ్వరి తదితరులు




బక్రీద్ సందర్భంగా విశాఖ ప్రజలందరినీ అల్లా చల్లగా చూడాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హైదరా సింకా మరియు కుటుంబ సభ్యులు కోరారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడియస్ రైస్ పట్టివేత



శృంగవరపుకోట : విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలం వెంకటరమణపేట గ్రామం వద్ద ఏపి35వై0480 నెంబర్ గల ఆటోలో అక్రమంగా తరలిస్తున్న 250కేజీల పి.డి.యస్.రైస్ ను స్వాధీనం యస్.ఐ అమ్మినాయడు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆటోని పటుక్కున్న రైస్ ని రివెన్యూ సిబ్బంది కి అప్పగింత.



విశాఖపట్నం జిల్లా పరిషత్ ఇండియన్ రెడ్‌క్రాస్ మరియు సంత్‌నిరంకారీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వరరావు

# శాసనసభలో చారిత్రాత్మక చట్టాలు

- వాలంటీర్లు అందరూ సచివాలయ సైనికులే
- నా విధులు పట్ల పూర్తి అవగాహనతో ఉన్నాను
- ఉద్యోగాల భర్తీకి సీఎం శ్రీకారం చుట్టారు
- రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం: సామాజిక న్యాయం కోసం శాసనసభలో చారిత్రాత్మక చట్టాలను తీసుకువచ్చామని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. పొందూరు మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో జరిగిన గ్రామ వాలంటీర్ల సమావేశంలో రాష్ట్ర శాసన సభాపతి స్థానిక శాసన సభ్యుని హోదాలో పాల్గొన్నారు. శాసన సభలో చేసిన చట్టాలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లకు చట్టం, కౌలు రైతుల చట్టం వంటి మంచి చట్టాలు చేశామని, నా హయాంలో జర గడం సంతోషంగా ఉందన్నారు. చట్టం చేయడం వలన వచ్చే శాసనసభ 50 శాతం మహిళలతో నిండుతుందని అన్నారు. ఇది రాష్ట్ర, దేశ చరిత్రలో గొప్ప విషయం అన్నారు. రాష్ట్రంలో 4.50 లక్షల వాలంటీర్లను, 1.50 లక్షల గ్రామ సచివాలయ ఉద్యోగాలను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయడం ఆనందదాయకమని అన్నారు. వాలంటీర్లు అందరూ సచివాలయ సైనికులని ఆయన పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు భరోసా ఇవ్వాలని, ప్రస్తుతం అదే జరుగుతోందని ఆయన అన్నారు. మాటకు కట్టుబడి మనసుతో పాలన చేస్తున్న ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామ సచివాలయాన్ని త్వరలో సందర్శిస్తానని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ పాలనా వ్యవస్థకు వాలంటీర్లు మూలమని చెప్పారు. దేశంలోని వివిధ రాష్ట్రాలు గ్రామ సచివాలయ వ్యవస్థ కోసం ఆరా తీస్తున్నారని ఆయన తెలిపారు.

శ్రీలంక, మలేషియా దేశం నుండి కూడా పరిశీలనకు సిద్ధమయ్యారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీకి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని, యువతకు ఇది ప్రయోజనం చేకూర్చుతుందని చెప్పారు. ప్రజలు నన్ను శాసనసభ సభ్యుడుగా చేస్తే, శాసన సభాపతిగా శాసన సభ్యులు అందరూ అవకాశం కల్పించారని తెలిపారు. నా విధులు పట్ల పూర్తి అవగాహనతో ఉన్నానని ఆయన స్పష్టం చేసారు.

ఎప్పుడూ వ్యవస్థలను భ్రష్టు పట్టించే దిశగా పనిచేయనని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎం.వి.రమణ, జిల్లా చేనేతకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి.సాయి, పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు గంట్యాడ రమేష్, తమ్మినేని చిరంజీవి నాగ్, కొంచాడ రమణమూర్తి, సువ్వారి గాంధీ, సువ్వారి దివ్య, మున్న, గాడు నాగరాజు, లోలుగు కాంతారావు, కోరుకొండ సాయి రామ్, అల్లంసెట్టి గిరి, కొంచాడ గిరి, మండల తహశీల్దారు, ఇన్‌ఛార్జ్ ఎం.పి.డి.ఓ తదితరులు పాల్గొనారు.



జూనియర్ లైన్‌మేన్ గ్రేడ్-2

## దరఖాస్తు మార్పుచేసుకోండి

ఏపీఈపీడీసీఎల్ సీజీఎం (హెచ్ఆర్‌డీ) నాగేశ్వరరావు

విశాఖ సిటీః ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) యందు ఎనర్జీ అసిస్టెంట్ (జూనియర్ లైన్‌మేన్ గ్రేడ్-2) ఉద్యోగమునకు సంబంధించి పత్రికా ప్రకటనను జూలై 29న ఇవ్వడం జరిగిందని ఏపీఈపీడీసీఎల్ సీజీఎం హెచ్ఆర్‌డీ పి. నాగేశ్వరరావు తెలిపారు. చాలా మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న సమయంలో పొరపాట్లు చేసినట్లు యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. కొంతమంది దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు వారి తప్పులు సవరించుకొనుట కొరకు (ఎడిట్ ఆప్షన్) తేదీ 13.08.2019 సాయంత్రం 4 గంటల నుండి ఇవ్వటం జరిగిందన్నారు. దరఖాస్తు పూరించు విషయంలో తీసుకోవలసిన అంశాలను క్లుప్తంగా పొందుపరచడం జరిగినది అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తదుపరి అవకాశం ఇవ్వబడదని తెలియజేశారు.

ఉద్యోగ ప్రకటన ప్రకారం అభ్యర్థుల వయస్సు 1.07.2019 నాటికి పూర్తిగా 18 సం. నిండి ఉండాలన్నారు. జనరల్ కేటగిరి అభ్యర్థులకు 35 సంవత్సరములు మరియు ఎస్‌సి, ఎస్‌టి, బిసి కేటగిరీ అభ్యర్థులకు 40 సం. దాటి ఉండకూడదు. ఎపి డిస్కంలలో అనగా ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్‌లలో కాంట్రాక్ట్ మరియు పొరుగు సేవలలో పని చేసిన వారు విధులలో చేరే నాటికి జనరల్ కేటగిరి అభ్యర్థులకు 35 సం. మరియు ఎస్‌సి., ఎస్‌టి, బిసి అభ్యర్థులకు సడలించిన వయస్సుతో 40 సం. ఉన్న వారిని పరిగణనలోకి తీసుకోబడును.

దరఖాస్తులందరూ తెలుసుకోవలసింది ఏమనగా వారి ఎస్-ఎస్‌సి, 10వ తరగతి మొత్తము మార్కుల నుండి 80 శాతం అత్యధిక మార్కుల ప్రకారము మెరిట్ లెక్కించెదరు. ప్రస్తుతము ఏపీఈపీడీసీఎల్ మరియు ఏపీఎస్‌పిడీసీఎల్‌లలో సర్వీసులో వివిధ కేటగిరీలలో ఓ అండ్ యం వర్కర్లుగా పని చేస్తూ ఇపిఎఫ్ నంబరు కలిగియున్న వారికి 6 నెలలు కాలపరిమితికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 20 మార్కుల వరకు కలుపబడును. ఎపి డిస్కంలలో ఏపీఈపీడీసీఎల్ మరియు ఏపీఎస్‌పిడీసీఎల్‌లలో పని చేయని అభ్యర్థులు ఇన్-సర్వీసు అభ్యర్థులుగా పరిగణనలోకి తీసుకోబడరు. ఎస్ఎస్‌సిలో గ్రేడ్ మార్కులు వచ్చిన వారు రిక్రూట్‌మెంట్ పోర్టల్లో ఇచ్చిన విధివిధానాల ప్రకారము తమ గ్రేడు పాయింట్లను మాత్రమే నమోదు చేసుకొనవలెను. దానిని మార్కులలోనికి తర్జుమా చేసే విధానము కూడా పొందుపరచడమైనది. తదుపరి వివరాల కోసం వెబ్‌సైట్‌లో ఇచ్చిన నంబర్లను సంప్రదించవలెనని ఆ ప్రకటనలో తెలిపారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని నాని



అమరావతిః బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీకగా జరుపుకుంటారని రాష్ట్ర రవాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట రామయ్య (నాని) అన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా మంత్రి పేర్ని మాట్లాడుతూ ముస్లిలం దరికి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధపడ్డ హాజరత్ ఇబ్రహీం, బలికి సిద్ధమైన కుమారుడు ఇస్మాయిల్‌ల త్యాగాలను స్మరిస్తూ ముస్లింలు ఈ పండుగ జరుపుకుంటారన్నారు. ఇస్లాం అనునది కేవలం అధ్యాత్మిక, ధార్మిక, జీవన విధానాలనే కాకుండా విశ్వజనీయత, విశ్వసోదరభావం, మానవకళ్యాణం, సామాజిక న్యాయం కలగలిపిన సంపూర్ణ జీవన విధానమని పేర్కొన్నారు. పేదలు, ధనికులు తేడా లేకుండా ముస్లింలందరూ ఆనందోత్సహాలతో జరుపుకొవాలని ఆకాంక్షిం చారు. ముస్లిం సోదరి, సోదరులను, సన్నిహి తులను అందరినీ నేను చేరుకోలేకపోవచ్చు. కానీ వారినెప్పుడూ గుర్తుంచుకుంటానన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ఎప్పుడు ముస్లిం సోదరులు, వారు అమితంగా ఇష్టపడే వారిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

### ఆ ట్విటర్ ఖాతాలను తొలగించండి: కేంద్రం

దిల్లీ: కశ్మీర్‌లో ఉన్న ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వివాదస్పద ఖాతాలను తొలగించాల్సిందిగా కేంద్రం ట్విటర్‌కు లేఖ రాసింది. జమ్ముకశ్మీర్ పునర్విభజన, ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్ లోయలో కేంద్రం ముందుగానే భారీ సైన్యాన్ని మోహరించి అక్కడి ప్రజల భద్రతకు ఇబ్బంది లేకుండా వ్యవహరిస్తోంది. అక్కడ ఉన్న అన్ని కమ్యూనికేషన్ వ్యవస్థలను కేంద్ర నిలిపివేసింది. తాజాగా కశ్మీర్‌లోయలో ట్విటర్ ద్వారా అసత్యాలను ప్రచారం చేస్తూ, అలజడులను సృష్టించే విధంగా పోస్టులు పెడుతున్న కశ్మీరీ ప్రాంతానికి చెందిన 8 ట్విటర్ ఖాతాలను తొలగించాలని కేంద్రం సదరు సంస్థకు విజ్ఞప్తి చేసింది. వాటిలో కశ్మీర్ వేర్పాటువాదనాయకుడు సయ్యద్ అలీ గిలానీ ఖాతా కూడా ఉంది. అయితే కశ్మీర్‌లో భారీసంఖ్యలో నిరసనకారులు రోడ్లపైకి వస్తూన్నారంటూ అంతర్జాతీయ మీడియా ప్రచారం చేస్తోంది.

తనపై తానే సెటైర్ వేసుకున్న

## సెహ్వాగ్



న్యూఢిల్లీ: సోషల్ మీడియాలో ఎక్కువగా వార్తల్లో నిలిచే వ్యక్తుల్లో భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఒకడు. అవకాశం వచ్చినప్పుడూ విభిన్న శైలిలో ట్వీట్లు చేస్తూ ఆకట్టుకుంటాడు సెహ్వాగ్. అయితే తనపై తానే సెటైర్ వేసుకునే సందర్భం వచ్చిందనుకున్నాడేమో, ఇప్పుడు అదే చేశాడు వీరు భాయ్. ఇక్కడ ఎనిమిదేళ్ల క్రితం భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన విషయాన్ని ప్రస్తావించిన సెహ్వాగ్.. బర్మింగ్‌హామ్‌లో జరిగిన మూడో టెస్టులో తాను రెండు ఇన్నింగ్స్‌ల్లో డకౌటైన విషయాన్ని మరోసారి పేర్కొంటూ నేను కింగ్ పెయిర్ స్కోరు చేశానంటూ ఎద్దేవా చేసుకున్నాడు. సరిగ్గా ఇదే రోజు(ఆగస్టు 12వ తేదీన) నేను కింగ్ పెయిర్ స్కోరు చేశా. ఈ ఘనత భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు ఆర్యభట్టకే దక్కుతుంది. మనం ఫెయిల్యూర్ కావడానికి జీరో చాన్స్ మాత్రమే ఉంటే ఇంకేమి చేస్తాం అని సెహ్వాగ్ ట్వీట్ చేశాడు. టెస్టుల్లో రెండు ఇన్నింగ్స్‌లో ఒక బ్యాట్స్‌మన్ డకౌట్‌గా పెవిలియన్ చేరితే కింగ్ పెయిర్‌గా పిలుస్తాం. ఇప్పుడు దాన్ని గుర్తు చేసుకున్న సెహ్వాగ్.. తనపై తానే సెటైర్ వేసుకుని మరీ అభిమానుల్ని మరోసారి ఆకట్టుకునే యత్నం చేశాడు. ఆ టెస్టు సిరీస్‌ను ఇంగ్లండ్ 4-0తో కైవసం చేసుకుంది. తొలి టెస్టులకు దూరమైన మూడో టెస్టులో ఆడి రెండు ఇన్నింగ్స్‌ల్లో సున్నాలకే ఔటయ్యాడు.

## రహానేకు బంపర్ ఆఫర్..

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో చెన్నై సూపర్ కింగ్స్‌కు ఎంఎస్ ధోని పర్యాయ పదంగా మారినట్టే.. రాజస్తాన్ రాయల్స్‌కు అజింక్యా రహానే మారుపేరుగా మారాడు. సుదీర్ఘ కాలం రాజస్తాన్‌కు వెన్నంటి నిలిచినా రహానే.. వచ్చే సీజన్‌లో ఫ్రాంచైజీ మారబోతున్నాడా అంటే అవుననే చెబుతున్నాయి క్రీడా వర్గాలు. ఐపీఎల్ 2020 సీజన్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ ఇప్పట్నుంచే కసరత్తులు ప్రారంభించింది. ఐపీఎల్ 12లో శ్రేయాస్ అయ్యర్ సారథ్యంలోని యువ ఆటగాళ్లు దుమ్ము దులిపారు. దీంతో 2012 అనంతరం తొలిసారి ఐపీఎల్ 12లో ప్లేఆఫ్‌కు చేరింది. అయితే వచ్చే సీజన్‌లో అనుభవం, యువతతో మిళితమై ఉండేలా ఢిల్లీ క్యాపిటల్స్ జాగ్రత్తలు తీసుకుంటోంది.

## గోవుల మృతిపై విచారణకు సిట్ ఏర్పాటు

అమరావతి : గోశాలలో గోవుల మృతిపై విచారణకై డీజీపీ గౌతం సవాంగ్ ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో సిట్ దర్యాప్తు ప్రారంభించనుంది. గోవుల మరణానికి కారకులను, అందుకు గల కారణాలను కనుగొనే దిశగా సిట్ విచారణ వేగవంతం చేయనుంది. కాగా విజయవాడ శివారులోని కొత్తూరు తాడేపల్లి గోశాలలో భారీ సంఖ్యంలో గోవులు మృతి చెందిన విషయం తెలిసిందే. శ్రావణ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

ఈ క్రమంలో పశువులకు పెట్టిన దాణాలో ఏమైనా విష పదార్థాలు కలిశాయా అనే అనుమానం వ్యక్తమవుతోంది. ఇక గతంలో కూడా ఇదే గోశాలలో పుడ్ పాయిజనింగ్ కారణంగా 24 గోవులు చనిపోయినట్లు స్థానికులు తెలిపారు.

## కాల్పులు జరిపాడు.. అరెస్టయ్యాడు..!

దిల్లీ: సామాజిక మాధ్యమాల్లో క్రేజ్ పెంచుకోవడానికి యువత చేస్తున్న ఆగడాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. ఆ క్రేజ్ కోసం తాము చేస్తున్నది మంచో, చెడో కూడా ఆలోచించకుండా ప్రవర్తిస్తున్నారు. తాజాగా దిల్లీలో ఓ వ్యక్తి సామాజిక మధ్యమాల్లో గుర్తింపు తెచ్చుకోవడానికి వినూత్నంగా ఏదైనా చేద్దామని ప్రయత్నించి చివరకు అరెస్టు అయ్యాడు.

వివరాల్లోకి వెళ్తే.. దిల్లీకి చెందిన ఫైజాన్(32) అనే యువకుడు ఆగస్టు 10న అతడి జన్మదినం ఉండటంతో విభిన్నంగా ఏదైనా చేసి గుర్తింపు తెచ్చుకోవాలని భావించాడు. అందులో భాగంగా ఒక వీడియో చేసి టిక్‌టాక్‌లో పోస్ట్ చేశాడు. అందులో అతడు నాటు తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వీడియో తీసుకున్నాడు. అనంతరం ఆ వీడియోను సామాజిక మాధ్యమాల్లో కూడా పోస్ట్ చేశాడు. దీంతో అది కాస్తా వైరల్ అయి పోలీసుల దృష్టికి వెళ్లింది. వీడియోను పరిశీలించిన పోలీసులు అది చాందిని మహల్ సమీపంలో సుయివాలన్ ప్రాంతంగా గుర్తించారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. అతడి నుంచి తుపాకీ, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో కనకమహాలక్ష్మికి శ్రావణ లక్ష్మీ పూజలు



విశాఖ సిటీః ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, సౌభాగ్య ప్రదాయిని ఆయన విశాఖ నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస పూజలు ఘనంగా ప్రారంభమయి అమ్మవారు విశేష సేవలందుకుంటోంది. ప్రతీ రోజూ వేదమంత్రాల మధ్య, నాదస్వర వాయిద్యాల మధ్య ఘనంగా అభిషేకాలు, కుంకుమ పూజలు, విశేష అలంకరణలతో అమ్మవారు సౌభాగ్యప్రదాయినిగా విలసిల్లుతోంది.

### అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్

నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని కలెక్టర్ వి. వినయ్‌చంద్ దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘనస్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి. రాంబాబు, పర్యవేక్షకుడు మూర్తి, ఏ. త్రిమూర్తులు, వేదపండితులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జైట్లీజీ.. త్వరగా కోలుకోవాలి



దిల్లీ: కేంద్ర మాజీ మంత్రి అరుణ్ జైట్లీ అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. మూడు రోజుల క్రితం ఆయన అస్వస్థతకు గురికావడంతో దిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు. ఆయన త్వరగా కోలుకోవాలంటూ కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ ట్వీట్ చేశారు. నా స్నేహితుడు అరుణ్ జైట్లీ ఆరోగ్యం మూడో రోజు కూడా నిలకడగా ఉందని ఎయిమ్స్ వైద్యులు తెలిపారు. ఆయన త్వరగా, పూర్తిగా కోలుకోవాలని కోరుకుంటున్నాను. మరోసారి ఆయనతో రాజకీయ కత్తులు దుయ్యాలని ఉంది అని ట్వీట్ చేశారు. గుండె, మూత్రపిండ సంబంధమైన సమస్యలతో ఆయన ఆస్పత్రిలో చేరారు. వైద్య బృందం ఆయనకు చికిత్స అందిస్తోంది. గత కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. గతేడాది ఆయన కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఎయిమ్స్ వైద్యులు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com